ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.06.2024 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ ఎల్లుండి సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్ లో మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.
2. అదిలాబాద్ జిల్లా తుమ్మిడిహట్టి లో barrage నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చెప్పారు.
3. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ – జిహెచ్.ఎమ్.సి పరిధిలో వున్న అన్ని ఆస్తులు, సౌకర్యాల మ్యాపింగ్ జరిపేందుకు సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు జి.హెచ్.ఎమ్.సి ప్రకటించింది.
4. రానున్న 48 గంటల్లో తెలంగాణాలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

OATH CEREMONY

బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ ఎల్లుండి ఆదివారం సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్ లో మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులచేత, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయిస్తారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఎన్.డి.ఎ సమావేశంలో ఈవిషయం తెలిపారు. ఎన్.డి.ఏ నాయకులు ఈరోజు రాష్ట్రపతిని కలుసుకొని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. అంతకుముందు ఈ ఉదయం ఎన్.డి.ఏ పార్లమెంటరీ పార్టీ పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్ లో జరిగిన సమావేశంలో నరేంద్రమోదిని తన నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి ఈ మేరకు చేసిన ప్రతిపాదనను ఎన్.డి.ఏ మిత్ర పక్షాల నాయకులందరూ సమర్ధించారు. నరేంద్రమోది లోక్ సభలో బిజెపి నాయకుడిగా, బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా కూడా ఎన్నికయ్యారు. ఈ పదవులకు అత్యంత అర్హత గల వ్యక్తి నరేంద్రమోది అంటూ... రాజ్ నాధ్ సింగ్ ఆయన పేరు ప్రతిపాదించగా, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ సమర్ధించారు. టి.డి.పి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... మోది దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం అనేక కీలక చర్యలు తీసుకుందని, దేశం గత పదేళ్లలో గణనీయమైన ప్రగతి, పరివర్తన సాధించిందని అన్నారు. ప్రధానమంత్రికి తన మద్దతు తెలియజేస్తూ బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ యునైటెడ్ అధ్యక్షుడు నితేష్ కుమార్ - మోది  నాయకత్వంలో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోది... ఎన్.డి.ఏ అధికారం కోసం చేతులు కలిపిన పార్టీల కూటమి కాదని, దేశం ముందు అన్న స్ఫూర్తితో పనిచేసేందుకు కట్టుబడి వున్న ఒక సమూహమని అన్నారు. అన్ని నిర్ణయాల్లో అంగీకారం వుండే లక్ష్యంతో కమిటీ పని చేస్తుందని, కొత్త ప్రభుత్వం సుపరిపాలన, అభివృద్ధి, సామాన్య పౌరుల జీవితాల్లో అతి తక్కువ

జోక్యం అనే సూత్రాలు ఆధారంగా పని చేస్తుందని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలను ఎన్నికల వాగ్దానాల విషయంలో విమర్శిస్తూ ఆయన... ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పు దోవ పట్టించాయని, కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో కనీసం వంద స్థానాలు కూడా గెలుచుకోలేకపోయిందని విమర్శించారు.

NSD

ఉత్తమ్ కుమార్ రెడ్డి

అదిలాబాద్ జిల్లా తుమ్మిడిహట్టి లో barrage నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఇది కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చెప్పారు. మేడి గడ్డ, అన్నారం బ్యారేజ్ లో జరుగుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ రోజు మంత్రి సుందిళ్ల అన్నారం మేడిగడ్డ సాగునీటి ప్రాజెక్టుల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు 94 వేల కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం కట్టారని గత ప్రభుత్వ హయంలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిందనీ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లు ప్రమాదంలో ఉన్నాయన్నారు. Congress ప్రభుత్వం వచ్చిన వారం రోజుల్లోనే బ్యారేజ్ లను ఎన్డీఎస్ఏ కు అప్పగించామని, చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ మధ్యంతర సూచనలు చేసిందన్నారు మూడు బ్యారేజ్ ల గేట్లు ఎత్తాలని నిపుణుల కమిటీ చెప్పిందన్నారు.

పిటిసి హనుమకొండ

GIS SURVEY

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ – జిహెచ్.ఎమ్.సి పరిధిలో వున్న అన్ని ఆస్తులు, సౌకర్యాల మ్యాపింగ్ జరిపేందుకు సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు జి.హెచ్.ఎమ్.సి ప్రకటించింది. డ్రోన్ ఆధారిత ఏరియల్ జి.ఐ.ఎస్ సర్వే, ఇంటింటి సర్వే ఈ రెండు పద్ధతుల ద్వారా ఆస్తుల

వివరాలను సమీకరించేందుకు ఈ చర్య చేపడుతున్నారు. పట్టణ ప్రణాళికల్లో జి.హెచ్.ఎమ్.సి పరిధిలోని ఆస్తులు, సౌకర్యాల సమాచారాన్ని విశ్లేషించి, నిర్వహించడం ద్వారా పౌరులు కేంద్రంగా అమలు చేసే సేవలను పటిష్టం చేస్తామని జి.హెచ్.ఎమ్.సి కమిషనర్ రోనాల్డ్ రాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నియో జియో ఏజెన్సీ అనే సంస్థకు ఈ ప్రాజెక్టును అప్పగించామని, 18 నెలల్లో సంస్థ పని పూర్తి చేస్తుందని ఆయన చెప్పారు. పట్టణ ప్రణాళికలను మరింత విస్తృతం చేసి, వనరుల వినియోగం, సేవలను మెరుగు పర్చే ప్రధాన లక్ష్యంతో అన్ని భవంతులు, మౌలిక సదుపాయాల సవివరమైన, సునిశితమైన మ్యాప్ లు తయారు చేస్తారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లో వున్న సమాచారాన్ని సమీకరించడం ద్వారా, పట్టణ ప్రాంతాల గురించి అవగాహన పెంచి, నిర్ణయాలను మరింత నిశితంగా తీసుకోగలిగుతామని కమిషనర్ చెప్పారు.

PN

ఎమ్.ఎల్.సి

వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల కౌంటింగ్ లో 3వ రోజు కౌంటింగ్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది.. మొదటి ప్రాధాన్యత ఓటులో ఏ ఒక్కరికీ కూడా విజయానికి అవసరమైన ఓట్లు లక్షా యాభై అయిదు వేల పై చిలుకు లభించకపోవడంతో ఎలిమినేషన్ ద్వారా ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తున్నారు. రాత్రి లోగా విజేతలను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు.

పిటిసి నల్గొండ

TRAFFIC

చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం రేపు ఉదయం నుంచి హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుగుతుంది. మృగశిర కార్తె ప్రారంభం సందర్భంగా బత్తిని గౌడ్ కుటుంబం వార్షికంగా చేపట్టే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. చేప మందు కోసం

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది ప్రజలు నగరానికి రానున్న దృష్ట్యా ఈ అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు నగర పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చేప మందు పంపిణీ సజావుగా జరిగేలా చూసేందుకు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ మళ్ళింపులు అవసరం బట్టి చేపడతామని పోలీసులు చెప్పారు.

SDP

GROUP 1

ఈ నెల 9వ తేదీ ఆదివారం నాడు జరిగే గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్షకు 4 లక్షల 3 వేల మంది విద్యార్థులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి చెప్పారు. ఈ పరీక్ష ఏర్పాట్లను సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో ఒక సమావేశం నిర్వహించారు. 31 జిల్లాల్లో 897 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహేందర్ రెడ్డి సమావేశంలో తెలియజేశారు.

PN

జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. జిల్లాకేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో ఈ రోజు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షనిర్వహణలో విధులు నిర్వహించే డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులు, పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు.

PTC అసిఫాబాద్

WEATHER

రానున్న 48 గంటల్లో తెలంగాణాలోని ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం వుందని వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం వుంది. గడిచిన 24 గంటల్లో జనగామ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అదిలాబాద్ జిల్లాలో నిన్న అత్యధికంగా 40.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

PN

అసిఫాబాద్

అసిఫాబాద్ జిల్లాలో పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసు సూపరిండెంట్ సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పశువుల రవాణా నివారించడానికి ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా పశువులు రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పిటిసి అసిఫాబాద్

నిర్మల్ జిల్లా

రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ప్రతీ రైతుకు విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఈ రోజు పట్టణంలోని అరుణ్ ఆగ్రో ఏజెన్సీస్ విత్తనాలు, పెస్టిసైడ్స్ షాప్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, షాపు యజమానులు నిబంధనలు

పాటించాలని, విత్తన నిల్వలు, ధరలు ప్రతి షాపులో ప్రదర్శించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

PTC

రాజన్న సిరిసిల్ల జిల్లా

రాజన్న సిరిసిల్ల  జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్  అయ్యే విధంగా చూడాలని, రాజన్న సిరిసిల్ల  జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై సమీక్ష  నిర్వహించారు.

PTC

BRS

తెలంగాణాలో కల్తీ మద్యం ప్రవేశపెట్టరాదని భారత రాష్ట్ర సమితి పార్టీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాస్తూ... బి.ఆర్.ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ – రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలకు సోమ్ డిస్టిల్లరీస్ అనే సంస్థకు అనుమతినిచ్చిందని, ప్రభుత్వం నుంచి తీసుకున్న రుణాలను ఎగవేసి, మధ్య ప్రదేశ్ లో ప్రభుత్వ ఖజానాకు ఈ సంస్థ భారీగా నష్టం కలిగించిందని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీ కల్తీ మద్యం ఉత్పత్తి చేస్తుందనడానికి దాఖలాలు వున్నాయని ఆయన ఆరోపించారు. సంస్థకు అనుమతి ఇచ్చామని ఎక్సైజ్ మంత్రి అంగీకరించారని, బి.ఆర్.ఎస్ హయాంలో కల్తీ మద్యం అందుబాటులో లేకపోవడంతో ప్రజారోగ్యాన్ని కాపాడామని ఆయన అన్నారు.

PN

రాజన్న సిరిసిల్ల జిల్లా,

నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే పిడి ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేసి దుకాణాలు జప్తు చేయాలని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. వరినాట్లు ప్రారంభమైనందున రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా వ్యవసాయాధికారులు అవగాహన కలిగించాలన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఈ రోజు జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదార్ శోభ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ రంగాన్ని సమీక్షిస్తూ టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని పోచారం సూచించారు.

PTC

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th JUNE, 2024**



**<u>GIS SURVEY:</u>** Greater Hyderabad Municipal Corporation (GHMC) today announced commencement of a comprehensive both drone-based aerial GIS survey and door-to-door surveys for mapping of all properties and utilities in GHMC jurisdiction. The Corporation has desired to Implement GIS based Survey and Mapping of Properties and Utilities to leverage its Citizen centric Services and to Analyse, Visualize, and manage Spatial Data in Urban Planning, GHMC Commissioner D.Ronald Rose said in a press release. M/s Neo Geo Agency has been identified for executing the Project in 18- months. He said this initiative is a significant step towards enhancing urban planning, service delivery, and resource management in the city. The main objective of the survey is to create detailed and accurate maps of all properties and utilities, Integrate various datasets across various departments of the State Government and provide a unified view of the urban landscape and Improve decision-making processes for urban planning and development, the Commissioner said. A Unique Identification Number will be

generated for easy identification of the location of the property to help GHMC in delivering Services to Citizens in an effective way in Door to door garbage Collection, Emergency / Disaster Management and Community Engagement, he said. The Drone data will be supplemented by a Ground survey for the Collection of field data and Surveyors will be deployed to capture the field data and the same will linked to Unique Identification Number of Property generated, he said. PN 20

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Khammam, Nalgonda, Suryapet, Rangareddy, Vikarabad, Sangareddy, Medak, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana during the next 48 hours Meteorological Centre said today in its daily weather report. Thunderstorm with rain accompanied by lightning and gusty winds (speed ranging from 30-40 kmph) is likely to occur at isolated places in the State during the next three days. Heavy rainfall occurred at isolated places in the Jangaon district of the state during the last 24 hours. Rain occurred at many places over Telangana during the same period. The highest maximum temperature of 40.3 degrees Celsius was recorded at Adilabad yesterday, the report added. PN 10



**BRS:** Bharat Rashtra Samiti (BRS) today urged the Congress government not to introduce adulterated liquor in Telangana. BRS leader Manne Krishank in his open letter to Chief Minister Revanth Reddy. Krishank said in his letter that Som Distilleries was granted permissions to sell liquor by the State government and alleged that companies was involved in producing adulterated liquor, defaulting loans taken from government institutions and causing significant losses to the State treasury in Madhya Pradesh. In this open letter, the BRS leader recalled Excise minister acknowledging the permissions given to Som Dislleries and claimed that during BRS rule the public health was protected by ensuring no adulterated liquor

was available. He urged Congress government to refrain from granting permissions to companies alleged to be involved in producing adulterated liquor. PN 11

**MLC:** The counting of votes polled in the Warangal-KhammamNalgonda graduate MLC by-election held on May 27 continues on third day today. The counting has been taking place in four halls of Duppalapalli State Warehousing Corporation warehouse in suburbs of Nalgonda town. The counting of first-preference votes for four rounds was completed yesterday night. Congress candidate Teenmar Mallanna received 1,22,813 votes, while the nearest BRS candidate, Enugu Rakesh Reddy, secured 1,04,248 votes. BJP candidate Gujjula Premender Reddy stood in third place with 43,313 votes. As per the rules, since no candidate secured more than 50 percent of the votes, the second-preference votes are now being counted. The result is likely to be announced by evening today. PTC 10

**GROUP I:** Telangana Public Service Commission (TGPSC) Chairman Mahender Reddy announced that 4.03 lakh students are expected to attend Group-I preliminary examinations scheduled for June 9. Chief Secretary Santhi Kumari conducted a video conference with district collectors and police officials to review preparedness for the exam. Chief Secretary also reviewed supply of seeds and fertilizers, the rural household survey under Mission Bhagiratha and stitching of school uniforms in districts, according to an official statement released today. TGPSC Chairman Mahender Reddy confirmed that all arrangements have been made for smooth conduct of preliminary exams to be held in 897 examination centers across 31 districts. PN 10



**OATH CEREMONY:** Senior BJP leader Narendra Modi will take oath as the Prime Minister for the third time on Sunday. The oath taking ceremony will be held at 6 PM in Rashtrapati Bhawan. Union Minister Pralhad Joshi informed this during the NDA Parliamentary Party meeting in New Delhi today. President

Droupadi Murmu will administer the oath to Narendra Modi and his new cabinet. The NDA leaders today met President and staked a claim to form new government. Earlier in the day, NDA Parliamentary Party unanimously elected Narendra Modi as its leader at the Central hall of the old Parliament building. Senior BJP Leader and Union Minister Rajnath Singh moved a proposal to elect Modi as NDA leader and it was supported by leaders of all NDA allies. Modi has also been elected as the leader of BJP in Lok Sabha and BJP parliamentary party. Proposing the name of Modi, Rajnath Singh said that he is the most suitable person for this posts. Supporting the proposal, Union Minister's Amit Shah and Nitin Gadkari seconded the proposal. TDP Chief Chandrababu Naidu said NDA government under the visionary leadership of Narendra Modi has taken significant initiatives in the last ten years and added the country witnessed remarkable progress and transformation. Extending his support to Prime Minister Modi, Bihar Chief Minister and JD (U) President Nitish Kumar said that they will work together under Modi's leadership. Speaking on the occasion, Modi said, NDA is not a group of parties that have come together for power but it is an alliance committed to work with the spirit of nation first. He said alliance aim will be to reach unanimity in all decisions and added the new government will focus on good governance, development and minimum interference in lives of common citizens. He attacked opposition parties over its poll promises and accused it of misleading people during poll campaign. Modi also took a dig at Congress saying party could not touch the figure of 100 seats in this Lok Sabha polls. NSD 26

**TRAFFIC:** The distribution of fish medicine by Bathini Goud family will commence from tomorrow morning at Exhibition Grounds at Nampally in Hyderabad. The State Government has make all arrangements for the event. Thousands of people from across the State and neighbouring States will throng the venue to take fish medicine. Meanwhile the city police imposed traffic diversions at Exhibition Ground and its surroundings from midnight to 6 am on Sunday on need basis to ensure smooth distribution of fish prasadam. SDP 7

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 7th JUNE, 2024**

**TSANB:** The State government extended the services of Telangana State Anti-Narcotics Bureau (TSANB) Director Sandeep Shandilya for one more year. The extension will come into force with effect from 1ST of this month, 2024 after his retirement on attaining age of superannuation on May 31. He will get paid remuneration, which was last drawn while in service after deducting pension. A government vehicle would be provided to him for official purposes apart from providing travel and dearness allowances on par with All India Service (AIS) officers and in-service officers of equivalent rank. PN 8

**UTTAM:** Irrigation Minister N Uttam Kumar Reddy said the State government is determined to construct a barrage at Tummidihatti in Adilabad district and added this was in the Congress party's election manifesto. The minister informed this while interacting with media persons after inspecting Sundilla barrage today. reacting on restoration of Medigadda barrage, Uttam Kumar Reddy said the government handed over the responsibility to National Dam Safety Authority (NDSA) to assess the damage that had occurred and measures to repair. NDSA, in its interim report, have listed out some recommendations and advised some tests to be done in Medigadda, Annaram and Sundilla barrages. The minister examined the ongoing works at Sundilla, Annaram and Medigadda barrage and instructed engineering department officials and concerned agencies to do work by following the recommendations of NDSA. PTC/ADB(TELUGU DIRECT)

**HEADLINES**

1. Senior BJP leader Narendra Modi to take oath as the Prime Minister for the third time on Sunday.
2. Irrigation Minister Uttam Kumar Reddy says State government is determined to construct a barrage at Tummidihatti in Adilabad district.
3. Greater Hyderabad Municipal Corporation (GHMC) to take up a comprehensive both drone-based aerial GIS survey and door-to-door surveys for mapping of all properties and utilities in GHMC jurisdiction.
4. Heavy rain is likely to occur at isolated places in Khammam, Nalgonda, Suryapet, Rangareddy, Vikarabad, Sangareddy, Medak, Mahabubnagar,

Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of Telangana during the next 48 hours.



**ORDER**

OATH CEREMONY – UTTAM – GIS SURVEY – TSANB -

**BREAK**

GROUP I – TRAFFIC – WEATHER – MLC – BRS – OTHER ITEMS IF ANY..